

గొల్ల కురుమలకు ప్రభుత్వం ప్రాధాన్యత: ఎంపీపీ

నవ తెలంగాణ -మిడ్జిల్

గొల్ల కురుమలకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్ని గ్రామాలలో రాజకీయాలకతీతంగా గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందని ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ శశిరేఖ బాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గొర్రెల పంపిణీలో భాగంగా మన మండలంలో 30 మంది లబ్ధిదారులకు దాన పంపిణీ పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో గొల్ల కురుమలను ఎలాంటి గొర్లు పంపిణీ చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా గొర్రెల సహకార సంఘం డైరెక్టర్ ఎల్లయ్య యాదవ్, పశు వైద్య డాక్టర్ శ్రావణి, మిడ్జిల్ ప్రెసిడెంట్ శంకర్ , వెంకట్ రెడ్డి , కంచన్పల్లి , మిడ్జిల్, వాడియాల , వస్పుల, బైరంపల్లి గ్రామాల గొర్రెల కాపలాదారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్
1
శుక్రవారం 18 ఆగస్టు 2023

తూకంలో మోసం జరుగుతుందని లబ్ధిదారుల ఆందోళన

నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని కొనగట్టుపల్లి గ్రామంలో రేషన్ బియ్యం తూకంలో మోసం జరుగుతుందని లబ్ధిదారులు గురువారం ఆందోళన చేశారు. దీనిపై ఎన్ఫోర్స్మెంట్ ఆదిత్య గ్రామాన్ని సందర్శించి రేషన్ బియ్యంలో జరుగుతున్న ఆగతోకలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. తూకంలో మోసం చేస్తూ లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం అందించడం లేదని లబ్ధిదారులు తెలిపారు దీంతో రేషన్ డీలర్ ను పక్కకు పెట్టి ఇతరులకు అప్పగించి నిత్యావసర సరుకులు సక్రమంగా అందించాలని సూచించారు.

శరవేగంగా ఎన్‌హెచ్ -167 కే
జాతీయ రహదారి పనులు

- రూ.1,800 కోట్లతో పనులు ..
- ఇప్పటికే రూ.629 కోట్లు కేటాయింపు
- కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, సింగోటం క్రాస్‌రోడ్లలో సోమశిల రోడ్డు ప్రాంతాల్లో వంతెన ఏర్పాటు
- ఏపీలోని నంద్యాల వరకు రోడ్డు నిర్మాణం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాకు 167-కే రూపంలో జాతీయ రహదారి నిర్మాణం కాబోతున్నది. కల్వకుర్తి నియోజకవర్గం కొట్ర నుంచి ఏపీలోని నంద్యాల వరకు రూ. 1,800 కోట్లతో జాతీయ రహదారి నిర్మించనున్నారు. మొదటి విడుతలో కొట్ర నుంచి మల్లేశ్వరం వరకు నాలుగు లేన్ల రహదారి కిగానూ రూ.629 కోట్లు కేటాయించగా.. ఇటీవలే ఓసంస్థ టెండర్ దక్కించుకున్నది. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ చేపడుతున్నారు. ఈ రహదారితో హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి 80 కిలోమీటర్ల మేర దూరం తగ్గనున్నది తెలంగాణతోపాటు రాయలసీమ ప్రాంతాల మధ్య వివిధ వ్యాపార వాణిజ్య సంబంధాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం తిరుపతికి జడ్చర్ల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే దూరభారం, వ్యయప్రయాసాలు తగ్గుతాయి. దశాబ్దానికి పైగా ఈ రహదారి ప్రతిపాదనలో ఉండగా.. ఇటీవలే కొలిక్కివస్తున్నది. కొట్ర నుంచి కొల్లాపూర్‌లోని మల్లేశ్వరం వరకు 86 కిలోమీటర్ల మేర రహదారి ఉన్నది. దీని ఏర్పాటులో భాగంగా రూ.600 కోట్లతో కృష్ణానదిపై కేబుల్‌బ్రిడ్జి కూడా నిర్మించనున్నారు.



ఇది ప్రపంచ ప్రఖ్యాతిగా నిలువనున్నది. ఈ రహదారి వల్ల హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంటున్నది. చౌరస్తా ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా కౌన్ పూచ్‌తా హై కొల్లాపూర్ అనే నానుడి చరిత్రలో మిగిలిపోనున్నది. కొల్లాపూర్ నియోజకవర్గంలో జాతీయ రహదారి భూములకు ఎ క్కడా లేని ధరలు వచ్చాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. కాగా, జాతీయ రహదారి మొదటి దశ పనులకు టెండర్ పూర్తి కాగా.. ఇరువైపులా బైపాస్ రహదారుల నిర్మాణాలకు టెండర్లను పూర్తి చేయాల్సి ఉంది. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, సింగోటం క్రాస్‌రోడ్లలో సోమశిల రోడ్డు ప్రాంతాల్లో వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.

ఈజంక్షన్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం మీదుగా నిర్మిస్తున్న 167 కే తొలి జాతీయ రహదారి. ఈ రోడ్డు పలు ఆధ్యాత్మిక ప్రాంతాలకు సమీపంగా వెళ్లనున్నది. అలాగే కృష్ణానది అనుసంధానంగా చేపట్టిన ఎంజీకేఎల్‌ఐ, త్వరలో పూర్తి కాబోతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులతో జాతీయ రహదారి పచ్చదనం సంతరించుకోనున్నది. జాతీయ రహదారి పనులను కొలిక్కి తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాలతో తెలంగాణ ఎంపీలు పార్లమెంట్‌లో పలుసార్లు ప్రస్తావించారు. దీంతో కేంద్రం పనుల పురోగతికి నిధులను కేటాయించింది.

ఎన్‌హెచ్ -167 కే జాతీయ రహదారి కందనూలు జిల్లాకు మణిహారంగా మారనున్నది. కొల్లాపూర్ సమీపంలో సోమశిల వద్ద వారధి మీదుగా ఇటు కల్వకుర్తి నుంచి.. అటు ఏపీలోని నంద్యాల వరకు 'హాయి'వే నిర్మాణం చేపట్టనున్నారు. రూ.1,800 కోట్లతో చేపట్టబోయే పనులకు ఇప్పటికే రూ.629 కోట్లు కేటాయించారు. ఇటీవలే ఓ సంస్థ టెండర్ దక్కించుకోగా.. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాల్లో భూసేకరణ కొనసాగుతున్నది. ఈ రహదారితో హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే దూరం 80 కిలో మీటర్లు తగ్గుతుంది.ఈ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. అలాగే ఇరు ప్రాంతాలకు రాకపోకలు పెరిగి సంబంధాలు పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య పరంగా నాగర్‌కర్నూల్ జిల్లా మరింత అభివృద్ధి చెందనున్నది. ఇప్పటికే రియల్ వ్యాపారం జోరందుకున్నది.

త్వరలో పనులు ప్రారంభిస్తాం..



నాగర్‌కర్నూల్ జిల్లాలో 167 కే జాతీయ రహదారి మంచి మార్పును తీసుకొచ్చింది. సీఎం కేసీఆర్ ఆదేశాలతో పార్లమెంట్‌లో ప్రస్తావించడంతో పాటు కేంద్ర మంత్రు లను కలిసి రహదారి ఆవశ్య కతను వివరించాం. ఇటీవలే తొలి విడుత పనులకు ఓ సంస్థ టెండర్ దక్కించుకున్నది. త్వరలో పనులు ప్రారంభించేలా కృషి చేస్తా.

పోతుగంటి రాములు, నాగర్‌కర్నూల్ ఎంపీ

ఏఎన్ఎంస్ ను రెగ్యులరైజ్ చేయండి

- మోకాళ్లపై నిరసన సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మెడికల్ అండ్ హెల్త్ లోని ఏఎన్ఎం రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి తెలంగాణ చౌరస్తాలో ఏఎన్ఎమ్స్ మోకాళ్లపై నిల్చొని నిరసన చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రాజు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పనిచేసిన ఏఎన్ఎంస్కు పరీక్షలు రాసి సెలెక్ట్ కావాలని ప్రభుత్వ విధించిన షరతులు బేశరత్తుగా ఉపసంహరించుకొని యధావిధిగా కాంట్రాక్టు రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన అన్ని రకాల కాంట్రాక్ట్ ను తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. నూతన నోటిఫికేషను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో వైద్యరంగంలోని అన్ని రకాల ఉద్యోగ కార్మికులు ఏర్పడి పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. మూడవరోజు సమ్మెలో నిరసన ప్రదర్శన నిర్వహించి మోకాళ్లపై నిరసనలు తెలియజేసిన వారిలో యూనియన్ నాయకులు నేహా, వాసవి, మంజుల, శ్రీలత, ఎస్తేరురాణి, అనిత, స్వప్న, ఆనంద్ బేబీ ,సునీత ,బుజ్జమ్మ సుగుణ ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గాంధీ సినిమా చూడండి



మహబూబ్ నగర్ : విద్యార్థులకు ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రదర్శిస్తున్న గాంధీ చిత్ర అందరూ చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. గురువారం ప్రదర్శనలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో మొదటి రోజు 23 స్క్రీన్ ల ద్వారా 12075 మంది విద్యార్థులు తిలకించినట్లు వారు తెలిపారు చిత్ర ప్రదర్శన లో భాగంగా మూడవ రోజు 4197 మంది విద్యార్థులు చిత్రాన్ని తిలకించినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ లోని బాలాజీ థియేటర్లో 409 మంది, శ్రీకృష్ణ థియేటర్లో 400, వెంకటాద్రి థియేటర్లో 350, వెంకటేశ్వర థియేటర్ లో 650 , శ్రీనివాస థియేటర్లో 700 ,జడ్చర్ల శ్రీనివాస థియేటర్ లో 500, జడ్చర్ల దేవి థియేటర్ లో 603 ,దేవరకద్ర రాఘవేంద్ర థియేటర్లో 585 మంది విద్యార్థులు ఇలా మొత్తం 4197 మంది విద్యార్థులు గాంధీ చిత్ర ప్రదర్శనను తిలకించినట్లు ఆయన తెలిపారు .గాంధీ సినిమా ఉచిత ప్రదర్శనలో భాగంగా విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, ఇతర పౌరులు సైతం ఉచితంగా సినిమాను పై థియేటర్లలో తిలకించవచ్చని తెలిపారు.

భవన నిర్మాణం కార్మికులు శిక్షణ పూర్తి



నవతెలంగాణ-గండీడ్

శిక్షణ పొందిన భవన నిర్మాణ కార్మికులు పని విధానంలో అందరికీ మదిలో ఉండాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుముడాల చెన్నయ్య అన్నారు.మండల పరిధిలోనివెన్నచెడ్ రైతు వేదికలో ఎన్ఎసి..ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ తరగతులు కార్యక్రమం గత 15 రోజుల నుంచి నిర్వహించి గురువారం ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సమస్త ఆధ్వర్యంలో గత 15 రోజులపాటు భవన నిర్మాణ కార్మికులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు శిక్షణ తీసుకున్న కార్మికులందరూ నూతన భవన కన్స్ట్రక్షన్,వర్కర్లు ఇంటి యజమానికి ఎక్కువ నష్టం జరగకుండా చూడాలన్నారు. గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున ఇలాంటి సమస్యలకు అండగా నిలువు నిలబడుతుందని అన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లారెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఖలీం,కోఆర్డినేటర్ గోపీనాథ్,హుస్సేన్, అనిల్ కుమార్, అంజత్ హెల్పర్స్, మేస్త్రీలు, ప్లంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా రాజేశ్వర్ రెడ్డి నియామకం



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా బాలానగర్ మండలానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు పొన్నడా సుబ్రహ్మణ్యం ప్రసాద్ నియామక పత్రం జారీ చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఇన్చార్జి మోహన్ కుమార్ మంగళం, డిసిసి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఉబెదుల్ల కొత్వాల్ , సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా తదితర నాయకులు నియామక పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ సేవాదళ్ విభాగాన్ని జిల్లాలో ప్రతిష్ట చేయాలని కోరారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ- హన్వాడ



నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దళితులకు మూడెకరాల భూమి రేషన్ కార్డులు వంటి సమస్యలను తీర్చాలని బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి మభ్యపెడుతున్నారన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి రేషన్ కార్డులు వంటి సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో హామీల పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడుతుందన్నారు. వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ఓటరు భాగస్వామ్యం పై ప్రణాళిక

- 19న ఐఓట్ ఫర్ షువ్యర్ అంశం పై 5 కే రన్
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ఓటు హక్కు ప్రాధాన్యత, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు, ఎన్నికలలో ఓటు హక్కు విలువ తదితర అంశాలపై అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఐ ఓట్ ఫర్ స్యూర్‌అనే అంశంపై 5 కె రన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు.5 కె రన్ ఏర్పాట్ల విషయమై గురువారం అయిన రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు ,తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 కె రన్ ను సంబంధిత రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఈ విషయమై వెంటనే మండల స్థాయిలో తహసిల్దారులు, సంబంధిత మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించాలని, రూట్ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 18 సంవత్సరాల వాయు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఇందుకుగాను డిగ్రీ ఆపై చదివే కళాశాల విద్యార్థులు, అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి ఓటర్ నమోదు పై ,అదేవిధంగా ఓటరుగా ఎన్నికలలో పాల్గొనే విషయంపై పెద్ద ఎత్తున అవగాహన చేపట్టాలన్నారు. ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచే విషయంపై దృష్టి సారించాలని తెలిపారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఇదివరకే జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈవీఎంల ద్వారా ప్రత్యక్షంగా ఈవీఎంలపై ఎలా ఓటు వేయాలో తెలియజేస్తూ సంచార ఈ వి ఎం వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికలలో రాష్ట్ర సరాసరి ఓటర్ టర్న్ అవుట్ 73.37 ఉందని, జిల్లాలో 80 .3 శాతం సరాసరి ఉందని, అయినప్పటికీ ఈ విడత ఇంకా ఎక్కువ ఓటర్ టర్న్ అవుట్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇందుకుగాను పోలింగ్ కేంద్రం వారిగా జాబితాలు తీసుకొని ఓటర్ టర్నవుట్ తక్కువ ఉన్నచోట వివరాలను విశ్లేషించాలని ,ముఖ్యంగా జాబితాలో చనిపోయిన ఓటర్లు ,శాశ్వతంగా చిరునామా మార్చిన వారు, ఒక ప్రాంతంలోని ఇంకో ప్రాంతానికి వెళ్లిపోయిన వారు, డబుల్ ఓటర్లు ఉన్నట్లయితే తొలగించాలని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలతో పాటు, తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం, క్యూలైన్ల ఏర్పాటు వీటన్నిటికి సంబంధించి ఒక ప్రణాళిక రూపొందించాలని, 18 నుండి 19 సంవత్సరాల వయస్సున్నవారు ఎక్కువమంది ఓటరు గా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి అమ్మాయిల నమోదు పెంచేలా ప్రణాళిక ఉండాలని అన్నారు. గతంలో జనవరి 1 నాటికి మాత్రమే 18 సంవత్సరాల వయసు నిండిన వారిని ఓటరుగా నమోదు చేసే అవకాశం ఉండేదని ,ఇప్పుడు అలా కాకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని ఆయన తెలిపారు .వీరితోపాటు ,80 సంవత్సరాలు దాటిన వారిపై ఓటర్ నమోదు విషయంలో దృష్టి సారించాలని , జిల్లాలో ఉన్న అందరూ థర్డ్ జెండర్లు ఓటరు గా నమోదయ్యేలా చూడాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో గతంలో మూడు చక్రాల సైకిళ్ళు ఇవ్వడం జరిగిందని, వాటిని గుర్తించి వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఆయా శాఖల వారిగా పోలింగ్ సిబ్బంది జాబితా ఇది వరకే పంపించినప్పటికీ మరోసారి పరిశీలించి రిటైర్ అయినవారు, బదిలీ అయిన వారిని తొలగించి కొత్తగా బదిలీ అయిన వారి వివరాలను పంపించాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి తహసిల్దారులు ఏఆర్వోలుగా వ్యవహరిస్తున్నందున తక్షణమే వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ ల ను తనిఖీ చేసి తుది నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాక తహసిల్దారులు వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని, ఆర్ ఓ లు సైతం పోలింగ్ కేంద్రాలు చూడాలని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితిలను ప్రత్యక్షంగా గమనించి నివేదిక సమర్పించాలని చెప్పారు. హౌస్ టు హౌస్ సర్వే, ఒక ఇంట్లో ఆరు మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లోని వివరాలకు సంబంధించి ధ్రువ పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటరు గా నమోదైన ఓటర్ల గుర్తింపు కార్డుల ప్రింటింగ్,ఎన్నికల ఫారాల పరిష్కారం పై తహసిల్దారులు దృష్టి సారించాలన్నారు. వీటితోపాటు నియోజకవర్గస్థాయి ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ను తయారు చేయాలని,నియోజక వర్గ కేంద్రంలో ప్రతివారం రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని అన్నారు . ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ,డిఆర్‌డిఓ యాదయ్య తదితరులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

టీఆర్ఎస్ అవినీతికి వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టం

- రుణమాఫీ మిత్తికి సరి..
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి
- కొనసాగిస్తున్న ప్రజాహిత పాదయాత్ర



నవ తెలంగాణ -మిడ్జిల్

జడ్చర్ల నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకులు ఇసుక, చెరువులో మట్టి అనుమతులు లేకుండా అక్రమంగా సంపాదిస్తున్నారని అక్రమాలకు అండగా ఉంటున్న అధికారులను మూడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అవినీతి పరులకు అండగా నిలిచిన అధికారులను వదిలిపెట్టమని, క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రజల ముందు నిలబెడతామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా గురువారం మండలంలోని కొత్తూరు, అయ్యవారిపల్లి , వెల్గొమ్ముల గ్రామాల్లో పాదయాత్ర కొనసాగింది. ఆయా గ్రామాలలో డప్పు వాయిద్యాలతో మహిళలు మంగళ హారతులు వాటి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం 2018 లో రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా కాలం గడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల అప్పుడే బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉచిత హామీలు గుర్తుకొస్తాయని ఎన్నికల అయిపోయినంక ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రజలు గ్రహించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకేసారి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని 500 కే మహిళలకు సిలిండర్లు, రైతుబంధు 15000, భూమిలేని కౌలు రైతుకు 12000, అందజేస్తామని తెలిపారు, మహిళలకు ఉచితంగా టికెట్ లేకుండా బస్సులో ప్రయాణించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయలతో ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక పేద ప్రజలు అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు, వితంతు మహిళలకు 4,000 పింఛను, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కళాశాలకు వెళ్లడానికి ఉచితంగా స్కూటీలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన మహమ్మద్ గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీలు మహమ్మద్ గౌస్ ,నరసింహ, సర్పంచ్ మున్నూరు జంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వైస్ చైర్మన్ ఉస్మాన్, అనిల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి శంకర్ నాయక్, ప్రశాంత్ రెడ్డి బంగారు, రమేష్ నాయక్ ,గోపి నాయక్, వెంకట్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు శివ, దోనూరు జంగయ్య, హరి గౌడు ,లక్ష్మారెడ్డి, అశోక్ కుమార్, రాములు రవీందర్ రెడ్డి చుక్కయ్య వెంకటయ్య వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



షరతులు లేకుండా 2వ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించండి



మహబూబ్ నగర్ : ఆరోగ్యశాఖలో ఎంతో కీలక స్థానంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎం ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు.తమని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ టిటిడి కళ్యాణ మండపం ముందు ధర్నా చౌక్ లో రెండో రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో అతి కీలకంగా ఇలా పని ఉంటుందని ప్రభుత్వం వీళ్ళ సేవలను గుర్తించి ఈ సమ్మె ఉధృతం కాకముందే రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో 115 మంది రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది ఉన్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉన్న ఉద్యోగులను ఎలాగైతే క్రమబద్ధీకరణ చేస్తుందో సెకండ్ ఏఎన్ఎంలను కూడా అదే మాదిరిగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, మంజుల, శ్రీదేవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

' ఉమ్మడి జిల్లాలో అన్ని అసెంబ్లీ సీట్లు గెలుస్తాం '

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉమ్మడి జిల్లాలో పార్టీ చాలా బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో అన్ని సీట్లు గెలుస్తామని ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకుడు రంగరాజన్ మోహన్ కుమార్ మంగళం అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. కాని తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్ష మేరకు పాలన కొనసాగడం లేదని ఆరోపించారు. కుటుంబపాలన నడుస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఒక్కటేనని అన్నారు. కవిత ఈడీ కేసులో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు. బీఆర్ఎస్ అంటే భారతీయ రాష్ట్ర సమితి అని ఎద్దేవాచేశారు. డీసీసీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు వ్యాఖ్యలను వక్రీకరిస్తూ అధికార పార్టీ ఒత్తిడితో పలు పోలీస్ స్టేషన్లలో రేవంత్ రెడ్డి, ఇతర నాయకులపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడాన్ని ఖండిస్తూ ఈనెల 19న మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తిరగబడదాం, తరిమికొడతాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, వైస్ చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పొన్నం ప్రభాకర్, మహేష్ కుమార్ గౌడ్ తదితర ముఖ్యనాయకులు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతామని అన్నారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, జంగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్, వినోద్ కుమార్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వసంత, బెక్కం అనిత తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మహబూబ్‌నగర్ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.





కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- ఏఐటీయూసీ, ఐద్వా నాయకులు



వనపర్తి : కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు సమ్మె శిబిరాన్ని ఐద్వా, ఏఐటీయూసీ , బీజేపీ నేతలు బీ. కృష్ణ, లక్ష్మి, శ్రీరామ్ సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చేస్తామని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా రెండవ ఏఎన్ఎంలతో పాటు రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ చర్చల్లో ఏఎన్ఎంల రెగ్యులరైజేషన్ అడగొద్దంటున్నారని అనడం తగదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని మాట ఇచ్చి తప్పారన్నారు. నోటిఫికేషన్లలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. నిరుద్యోగ భృతి కలగానే మిగిలిందని పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణ పాఠం తప్పదన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు నెలల తరబడి పోరాటం చేస్తే ఉక్కు పాదంతో అణిచివేసి, ఇప్పుడు ప్రభుత్వంలో విలీనం అంటున్నారని విమర్శించారు. గవర్నర్ తమిళిసై ఆర్టీసీ కార్మికులకు న్యాయం కోసం విలీనం సందర్భంగా మార్పులు సూచించారన్నారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ , నిరుద్యోగుల పోరాటానికి అండగా ఉంటామన్నారు. ఏఎన్ఎంల నాయకులు కృష్ణవేణి, లక్ష్మమ్మ, సుమిత్ర, పార్వతి ,రాధ, శ్రీదేవి ,లావణ్య శారద, లలిత , సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చురాము పాల్గొన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన



వనపర్తి : మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగువాడ హైస్కూల్లో బాలల హక్కులు, రక్షణ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుంచి సోషల్ వర్కర్ ఎం. నరేందర్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, చైల్డ్ లేబర్ యాక్ట్ ల మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలకు, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలురకి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఇందుకుగానూ రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం 2012 ప్రకారం బాలల పైన ఎటువంటి లైంగిక వేధింపులకు గురిచేసిన కూడా చట్టం ప్రకారము శిక్షింపబడుతారన్నారు. సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్ గురించి అమ్మాయిలకు అవగాహన కల్పించారు.18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాల బాలికలు ఎటువంటి ఇబ్బందులకు గురి అయిన కూడా చైల్డ్ లైన్ నెంబర్ 10 9 8 కి కాల్ చేసి తెలపడం చేయాలని సూచించారు.బాలల కోసం పనిచేస్తున్న బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారికి తగు న్యాయం చేకూర్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కృష్ణ రెడ్డి, చైల్డ్ లైన్ సిబ్బంది రవిరాజు, రాజు,రాజేష్,స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జీపుయాత్ర ..



కొత్తకోట : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణకై సమరభేరి జీపుయాత్రను అమరచింత మండల కేంద్రంలో ప్రారంభమై మదనపురం మండలంలోని కేజీబీవీ. రెసిడెన్షియల్ స్కూల్ . ఎస్సీ హాస్టల్ లకు యాత్ర బృందం వెళ్లి పర్యవేక్షించడం జరిగింది. ఆదేవిధంగా కొత్తకోట మండలంలోని ఎస్సీ హాస్టల్ బాలుర ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల.. సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం.. సాంఘిక సంక్షేమ కళాశాల హాస్టల్ ..ఎస్సీ హాస్టల్.. సమరభరి జీపుజాత బృందం కలిసి కొత్తకోట మండలంలో ఉన్నటువంటి గురుకులాలలో సందర్శించడం జరిగింది.. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ను, ప్రభుత్వ విద్యారంగానికి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రచార ఆర్భాటమే తప్పా ఆచరణలో శూన్యం అన్నారు. కొత్తకోట కేంద్రంలో బీసీ హాస్టల్ సొంతభవనం లేక అద్దె భవనాల కొనసాగుతుందని, వెంటనే సొంత భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చే శారు. ఫిబ్రవరి నుంచి పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కొత్తకోట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడంతో చాలామంది విద్యార్థులు ఉన్నత విద్య చదవడం అభ్యసించడానికి వనపర్తి మహబూబ్నగర్ జిల్లాలకు విద్యార్థులు పై తరగతి కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ,జిల్లా కమిటీ సభ్యులు కుమార్, నాయకులు మల్లేష్ వంశీ ఈశ్వర్ ప్రసాద్ వినయ్ మహేష్ రమేష్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

వనపర్తి : బుధవారం రాత్రి బైక్ ప్రమాదంలో మృతి చెందిన చిలుక సాయికి ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేన రెడ్డి లు గురువారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి భరోసానిచ్చారు. చిలుక సాయికి వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కదుకుంట్ల గ్రామానికి చెందిన చిలుక చంద్రయ్య కుమారుడు చిలుక సాయి యాక్సిడెంట్కు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఉన్న చిలుకసాయి భౌతిక కాయాన్ని డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి కదుకుంట్ల గ్రామానికి వెళ్లి చిలుకసాయి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రి యల నిమిత్తం బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్దన్, మెంటపల్లి రాములు, ద్యారపోగు వెంకటేష్, నందిమల్ల చంద్రమౌళి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం అమలు చేయాలి : కాంటాక్టు ఉద్యోగులు



రేవల్లి : కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంటాక్టు ఉద్యోగులు కోరారు. అక్రమ అరెస్టులకు నిరసనగా సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు గురువారం గోపాల్ పేట మండల విద్యాశాఖ కేంద్రంలో భోజన విరామ సమయంలో, నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్‌పేట్ మండల కేంద్రంలో హైదరాబాదులోని విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో ధర్నాలో దాదాపు వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారన్నారు. ఈ ధర్నాలో కనీసం ప్రభుత్వానికి తమ సమస్యలు చెప్పుకుందామని వెళితే, అక్కడ ఏమాత్రం కార్యక్రమం జరగకుండా కమిషనర్‌కి కూడా కనీసం సమస్యలు చెప్పుకొని వినతిపత్రం ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి గంధం చంద్రశేఖర్, జిల్లా నాయకులు బి.శ్రీనాథ్,రమేష్, మండల ఉద్యోగులు మోహన్,నిర్మల, లావణ్య,అమృత,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువతకి ఉపాధి కల్పించడంలో కేంద్రం విఫలం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

వనపర్తి : దేశంలో యువతకి ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘనంగా విఫలమైందని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ విమర్శించారు. గురు వారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జిల్లా విస్తృతస్థాయి సమావేశం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికి రెండుసార్లు అధికారంలోకి వచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మివేస్తూ బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందన్నారు. ఎన్నికల్లో హామీలను అమలు చేయకుండా ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ విభజించు పాలించు అన్న చందంగా పాలన కొనసాగిస్తుందని అన్నారు. ఇందుకు మణిపూర్ రాష్ట్ర ఘటననే నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియమకాలను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల్లో యువత కిచ్చిన నిరుద్యోగ భృతి హమీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువత అవినీతి అంతంకై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కన్వీనర్ రాజశేఖర్, జిల్లా నాయకులు మహేష్, ఖాజా, కమలాకర్, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

పెద్దమందడి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన 'మాదిగల విశ్వరూప మహాసభ' చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ అన్నారు. బుధవారం రాత్రి పెద్ద మందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం కీలక దశకు చేరుకుందని,ఈ సమయంలో మాదిగ జాతిని అంతిమ యుద్ధానికి సిద్ధం కోసం ఆగస్టు చివరి వారంలో హైదరాబాద్ లో మాదిగల విశ్వరూప మహాసభ జరుగు తుందన్నారు. రాజకీయ పార్టీలని ఎస్సీ వర్గీకరణ అం శాన్ని ఉపయోగించుకొని మాదిగల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయే తప్పా పార్లమెంట్‌లో బిల్లు పెట్టి సమస్య పరిష్కారం చేయడం లేదని అ న్నారు. అధికారంలోకి వచ్చేంత వరకు ఎస్సీ వర్గీక రణకు అనుకూలంగా మాట్లాడి తీరా అధికారంలోకి రాగానే వర్గీకరణను విస్మరిస్తున్నారని అన్నారు. ఇక కపట రాజకీయాలు మాదిగల ముందు చెల్లవు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అన్ని పార్టీలను మాదిగ జాతి నమ్మిందని, కానీ ఏ పార్టీ నిజాయితీగా మాదిగలకు న్యాయం చేయలేకపోయిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించిన పార్టీని మాదిగలు గుండెలో పెట్టుకుంటారని, ఎస్సీ విస్మరించి మోసం చేస్తే రాజకీయంగా పాతరేస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ అంశం మీదనే మాదిగలు ఓట్లు వేస్తారని అన్నారు. వర్గీకరణ చేయకపోతే మాదిగలే సొంతంగా రాజకీయ బరిలోకి దిగుతారని, తమ ఓట్లు తమకే వేసుకునేలా ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మాదిగలు ఎదగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్షలాది మందితో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లా నలుమూలల నుంచి మాదిగలు పెద్ద ఎత్తున ఇంటిల్లిపాదీ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమన్వయకర్త కే.కేశవులు, తగుల వెంకటస్వామి కొమ్ము చెన్నకేశవులు, కర్ణాకర్, బాబు, భాచి, శ్రీకాంత్, మన్యం, శీనులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల దరఖాస్తులను అడ్డుకుంటే చర్యలు

- జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్‌కుమార్

వనపర్తి : మద్యం దుకాణాల దరఖాస్తులను సిండికేట్ గా ఏర్పడి ఎవరైనా అడ్డుకుంటే చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఎక్కడ ఉన్నా తమ ప్రాంతానికి సంబంధించిన టెండర్లలో పాల్గొనేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా పరిధిలోని 37 దుకాణాల టెండర్ల లో పాల్గొనేందుకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. హైదరాబాదులోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం, ఆబ్కారీ కార్యాలయం నాంపల్లి లోనూ దరఖాస్తులు స్వీకరించేందుకు అవకాశం ఉందన్నారు. టెండర్ల లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారికి, వారికి సహకరించే సిబ్బందికి, అధికారుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దరఖాస్తులలో సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబరు 1800 4252523 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని వస్త్ర, కిరాణా, సిమెంటు, నిత్యర వ్యాపారస్తులకు టెండర్ల ప్రక్రియ పై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. 21 సంవత్సరాల నిన్న ఎవరైనా టెండర్ లో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. గతంలో నాలుగు వాయిదాలలో లైసెన్స్ ఫీజు చెల్లించేవారని, ప్రస్తుతం ఆరు వాయిదాలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఈ మద్య దుకాణాల టెండర్ల కోసం 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ నెల 21వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రజావాణి హాలులో డ్రాలు తీస్తామని పేర్కొన్నారు. 17వ తేదీ నాటికి 37 దుకాణాలకు 300 దరఖాస్తులు అందాయని తెలిపారు. 17, 18 తేదీలలో దాదాపు వెయ్యి దరఖాస్తులు అందుతాయని ఆశిస్తున్నామన్నారు. ఈ దరఖాస్తు రెండు లక్షలు డీడీ లేదా చాలన్ రూపంలో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఏసి డీ. శ్రీనివాస్, ఏపీ ఈ ఎస్ బి శ్రీనివాస్, సీఐలు సుభాష్ చందర్, బీ ఓంకార్, జి కళ్యాణ్, ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వంట కార్మికులకు చీరల అందజేత



మదనాపురం : మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్ గురువారం చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వంట కార్మికుల శ్రమను చూసి వారికి తోడ్పాటు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మన్యం నాయక్, కిరణ్ కుమార్, వంట కార్మికులు మొగులమ్మ, సాయిప్రియ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయం లో గురువారం మధ్యాహ్నం వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్, వనపర్తి జిల్లా ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు రాముని నీలేష్ , సింగం ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి గురువారం అన్నదానం నిర్వహి స్తారని అందులో భాగంగా గురువారం అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాముని నీలేష్, నవీన్ , ఉదయ్ కుమార్ , భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



వీపనగండ్ల : మండలంలోని నగర్ల బండ తండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, పాఠశాల, నర్సరీని ఎంపీడీవో కథలప్ప గురువారం పరిశీలించారు . గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్ర మంలో భాగంగా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, కంప చెట్లను తొలగించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల కు మెనూ ప్రకారం భోజనం అందించాలని, చిన్నారుల బరువును పరిశీలి ంచారు. అదేవిధంగా గృహ లక్ష్మీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇంటి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన



కొత్తకోట : మున్సిపాలిటీ కేంద్రంలోని 15వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ అధికారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో..గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ పరిశీలన కార్యక్రమాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాలు, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ సూచన మేరకు..ఆ వార్డు కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ పాల్గొని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండీ సాధిక్, పట్టణ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్, ఎస్సీ కాలనీకు చెందిన జోషి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పరిశీలన..

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీలో వివిధ వార్డులను కొన్ని రో జుల క్రితం స్వీకరించిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులను చైత్ర సాయిలు మునిసిపల్ సిబ్బంది పరిశీలిస్తున్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 75 దరఖాస్తులు వచ్చినట్లు పది గ్రూపులుగా వార్డుల్లో పరిశీలి స్తున్నట్లు మున్సిపాలిటీ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నరేందర్, శివకుమార్ , ఆంజనేయులు, మగ్బుల్ బిన్ సయ్యద్, విజయ కుమార్, వేణుగోపాల్, పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంక టేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబ ంధిత అధికారులు తమ ప్రగతి నివేదికలతో రావాలని, అదేవిధంగా మండల ,ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేసేందుకు పలు విభాగాల్లో అధికారుల నియామకానికి దరఖాస్తులు నా ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ రవిశంకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ దావాఖాన పరిధిలోని ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్, హెూమియోపతి మెడికల్ ఆఫీసర్, స్వీపర్ నర్సింగ్ ఆర్డర్లు ఆఫీసర్ పోస్టుల నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. బీ ఎ ఎం ఎస్, బీహెచ్ ఎం ఎస్ చేసిన బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ లో రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు స్వీపర్ నర్సింగ్ ఆర్డర్లీ పోస్ట్ కు చదవడం రాయడం వచ్చి ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత జిల్లా కార్యాలయంలో అందజే యాలన్నారు. రుసుము రూ.500, 300ల చొప్పున డీడీ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



గ్రామ గ్రామాన వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సేవలు

పెద్దకొత్తపల్లి : జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా వృద్ధులకు ఉచిత సంచర వాహన వైద్య సేవలను గ్రామ గ్రామానికి తిరిగి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తున్నారని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్, తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ జనరల్ సెక్రెటరీ మధు మోహన్ రావు లు సూచించారు. మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో గురువారం వృద్ధుల సంచార వాహన ఉచిత సేవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ , తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ జనరల్ సెక్రెటరీ శ్రీ మధన్ మోహన్ రావు హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాపట్ల గ్రామంలో 86 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం డిపార్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటివద్దనే సేవలందించేందుకు ఈ సంచార వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ మెడికల్ యూనిట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ స్వర్ణ లత , వైద్య అధికారి డా.విజయ్, రెడ్ క్రాస్ సెక్రటరి సి. రమేష్ రెడ్డి, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి. కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణ రావు, నారాయణ , సి.ఎచ్.ఓ. వెంకట శ్రీనివాస్, సూపర్వైజర్ బాలాజీ జ్యోతి, సురేష్, ఏ.ఎస్.ఎమ్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ- కొల్లాపూర్



అభివృద్ధి చేసే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కే మా మద్దతు అంటూ కొల్లాపూర్ మండల పరిధిలోగల రామ్ నాయక్ తండాకు చెందిన 40 మంది వివిధ పార్టీల నాయకులు,యువకులు నేడు ఎమ్మెల్యే అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ముద్రించాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం బీసీ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. గద్దర్ కుటుంబ సభ్యులకు తన సాను భూతిని తెలుపుతూ ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ముద్రించాల్సిన అవసరం ఉం దన్నారు. గద్దర్ సొంత ఊరు తూప్రాన్లో ఆయన పేరిట స్మారక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. గద్దర్ చేత కంట తడి పెట్టించిన కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలన్నారు. 9 ఏళ్లలో ఒక్కసారి కూడా గద్దర్ కి అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. విషయంలో కేసీఆర్ ఒక నియంతలా వ్యవహరించారన్నారు.

నవోదయలో 11వ తరగతి ప్రవేశానికి ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలోని వట్టెం నవోదయ పాఠశాలకు గత నెల 22వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ గర్ జిల్లా వ్యాప్తంగా వట్టెం నవోదయ విద్యాలయలో 11వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించిన ప్రవేశ పరీక్ష లో ఉత్తీర్ణులై, ప్రవేశానికి ఎంపికైనటువంటి అభ్యర్థుల జాబితాను ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ గురువారం విడుదల చేశారు. ప్రవేశానికి ఎంపికైన అభ్యర్థులు ఈనెల 21వ పూరించిన సంబంధిత ప్రవేశపత్రం, పదవ తరగతి మార్కుల జాబితా, కుల ధృవీకరణ , గ్రామీణ ప్రాంత ధ్రువీకరణ, మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు ,రెసిడెన్స్ సర్టిఫికెట్ లతో విద్యాలయానికి వచ్చి ప్రాథమిక ప్రవేశాన్ని పొందగలరని ప్రిన్సిపాల్ సూచించారు. తుది ప్రవేశాన్ని ధ్రువీకరించిన అనంతరము మాత్రమే అభ్యర్థులు టీసీను, సామాగ్రిని తీసుకురావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

నిరుపేదలకు ' సిఎంఆర్ఎఫ్ పథకం '

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



నిరుపేదలకు, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురై చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కొండంత అండగా ఉంటుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన బి.సత్యం అనారోగ్యంతో బాధ పడుతు మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వివరించగా ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ పథకం కింద 1,00,000 రూపాయల ఎల్వోసిని మంజూరు చేయించి గురువారం వారి కుటుంబ సభ్యులకు అంద చేశారు. తమ వినతిని లక్ష ఎల్వోసిని మంజూరు చేయించినందుకు సిఎం.కేసీఆర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పొలాలలో విద్యుత్తు తీగలు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



పంట పొలాలలో విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసేవారిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అచ్చంపేట మండల ఏఈ కే. ఆంజనేయులు గురువారం నవతెలంగాణ దినపత్రిక అచ్చంపేట రూరల్ రిపోర్టర్ అంకిరోనిపల్లి గ్రామ పరిసరాలలో ఏర్పడిన విద్యుత్తు సరఫరా అంతరాయానికి గాను అడిగిన సమాచారానికి గురువారం ఫోనులో వివరణ ఇచ్చారు. రైతులు అడవి పందుల నుండి తమ పంటలకు రక్షణ పేరుతో ఏర్పాటు చేసుకుంటున్న విద్యుత్తు వైర్లకు పందులు చిక్కి అవి మరణించడమే కాక విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌లు సంభవించి జంపర్లు ఎగిరిపోయి విద్యుత్తు సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. దీనివల్ల ఇతర రైతులకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటమే కాక సంస్థకు, అటు వన్యప్రాణుల ప్రాణులకే కాక వ్యక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఇది చట్టవిరుద్ధమైన చర్య అని, అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ - తెలకపల్లి

మండలానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులు కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గట్టునెల్లికుదురు ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు తోపాటు వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు నాయకులు మండల పరిధిలోని తాళ్లపల్లి, నడిగడ్డ, పెద్దపల్లి, కారువంగ, పెద్దపల్లి, గౌతంపల్లి, అనంతసాగర్, వట్టిపల్లి ,రామిరెడ్డిపల్లి ,దాస్ పల్లి, పెద్దూరు, గౌతమ్ పల్లి, ఆలేరు, బొప్పల్లి, గట్టు రాయిపాకుల తదితర గ్రామాలకు చెందిన పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వనవాసి విద్యార్థులతో ఎంపీ రాములు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పుట్టినరోజు వేడుకలు వనవాసి సేవ ప్రకల్ప అచ్చంపేటలో ఆదివాసీ చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు కోట కిషోర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు, స్వీట్లు, కేకులు పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు స్వీట్లు కేకులతో పాటు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిబీఆర్ ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు కోట కిషోర్, సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్, పాఠశాల సమితి కార్యదర్శి మిరియాల సుధాకరయ్య, కోశాధికారి కోట భాస్కర్, ప్రిన్సిపాల్ ఇందిరమ్మ, వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- ఎంచుకున్న రంగంలో పట్టుదలతో నైపుణ్యాన్ని పెంచుకోవాలి
- ఏ రంగంలో రాని పేరు, ప్రఖ్యాతలు క్రీడల ద్వారా పొందవచ్చు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అచ్చంపేట మండల స్థాయి బాలబాలికల క్రీడా పోటీలను



ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విధ్యార్థులకు చదువుతో పాటు క్రీడారంగంలో కూడా ప్రావీణ్యం వుండాలని అన్నారు. విద్య ద్వారా మంచి పేరు, జ్ఞానం లభిస్తుందని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం, మేధస్సు వికసించడమే కాకుండా స్పోర్టివ్‌నెస్ పెంపొంది తమ జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యకే ప్రాధాన్యతనిస్తూ నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా చదువుకుంటూనే ఎంచుకున్న రంగంలో పట్టుదలతో ప్రావీణ్యాన్ని పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు, ప్రధాన ఉపాధ్యాయులు జే.శ్రీనివాసు రెడ్డి, మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి కాంట్రాక్టు ఏఎన్ఎంల నిరసన

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆఫీస్ ఎదురుగా 3వ రోజు సమ్మె సందర్భంగా మోకాళ్లపై నిలబడి నిరసన చేశారు. ఈ కార్యక మంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లా యిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పసియోద్దీన్ సీఐటీయూ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సుగుణ , కృష్ణవేణి సుగుణ పరిమళ , రాజేశ్వరి, కళావతి, సునీత ,జలజ జ్యోతి, అనురాధ, కళావతి, రాజేశ్వరి, స్వప్న, జ్యోతి, లక్ష్మీ నరసమ్మ, సౌమ్య, రమ, నాగలక్ష్మి



వనజ పరిమళ చంద్రకళ ,అరుణ, సుజాత, హైమావతి ,నిర్మల, శిరీష, తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం లో భాగంగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లతపాటు అర్బన్, ఈసీ ఎబెకెయస్ ,104 ,వివిధ రకాల ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ ఆఫీస్ ముందు రెండవ ఏ ఎన్ ఎంల నిరవధిక సమ్మె 2వ రోజు నిరసన కొనసాగించారు. కార్యక్రమంలో ఎబెకెఎస్ రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య, ఏఐటియుసి జిల్ల ప్రదాన కార్యదార్శి మారేడు శివశంకర్ , అధ్యక్షులు పర్వీన,ప్రధాన కార్యదర్శి స్రవిద్య జిల్లా సి.శ్రీనివాసులు, వెంకట స్వామి, హిమ బిందు, భాగ్య, పద్మ, మంజుల, రాధ,మీనా, తిరుమల, సురేఖ పాల్గొన్నారు.

'బహుజన స్థాపన కోసం బహుజనులంతా ఏకం కావాలి '

పెద్దకొత్తపల్లి : బహుజన రాజ్యం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యా స్థాపనకు కృషిచేయాదామని జై గౌడ ఉద్యమ జిల్లా అధ్యక్షులు గంద్రాతి నారాయణ గౌడ్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఘనంగా వేడుకలను జై గౌడ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై గౌడ జిల్లా అధ్యక్షుడు గంద్రాతి నారాయణ గౌడ్, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్



ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగలాయిల సామ్రాజ్యంలో అణగారిన, బడుగు బలహీన వర్గాల, బహుజనులను చిన్నచూపు చూసి వెట్టిచాకిరీకి గురిచేసిన బహుజనులందరినీ హింసిస్తున్న మొగలాయిల అరాచకాలను భరించలేక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులందరినీ ఏకం చేసి ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి మొగలాయిల సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి గోల్కొండను జయించి బహుజన చక్రవర్తిగా పేరుందారనివారు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని నేటి యువత బహుజన స్థాపన కోసం, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల అధ్యక్షుడు కుందేన ఆంజనేయులు గౌడ్, కట్ట ఉమా శంకర్ గౌడ్, పెద్దకొత్తపల్లి మండల జై గౌడ్ ఉద్యమం నాయకులు తమటం యుగేందర్ గౌడ్, లింగాల చక్రధర్ గౌడ్, కట్ట రమేష్ గౌడ్, పెద్ద లింగస్వామి గౌడ్, వంగ లింగస్వామి గౌడ్, బొడ్డు మోహన్ గౌడ్, సింగోటి గౌడ్, తమటం రామన్ గౌడ్,సూర్య నరేందర్ గౌడ్, ఏదుల నిరంజన్ గౌడ్, బొడ్డు గోపి గౌడ్, కాటమోని సురేందర్ గౌడ్, యాపట్ల వెంకటేష్ గౌడ్, నిరంజన్ గౌడ్, పెద్ద లాలయ్య గౌడ్, చిన్న లాలయ్య గౌడ్, వెన్న చర్ల శ్రీనివాస్ గౌడ్, కే. లింగస్వామి గౌడ్, కే. రవి గౌడ్, గుంద్రాతి పరుశురాం గౌడ్, గుంద్రాతి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల కోసం ఎమ్మెల్యే స్థల పరిశీలన

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ లో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించుకోవడం కోసం కొల్లాపూర్ నుండి సోమశిల వెళ్లే దారిలో ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గానికి గౌరవ కేసీఆర్ ఆశీస్సులతో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందన్నారు. ఈ సంవత్సరం హార్టికల్చరల్ కళాశాల ప్రారంభమవుతున్నందున తాత్కాలికంగా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఐ.డి పాఠశాలను తాత్కాలిక కార్యాలయం,విద్యా తరగతులు ఏర్పాటు చేయడానికి పరిశీలించామన్నారు. ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి,అసోసియేట్ డీన్ డాక్టర్.సైదయ్య ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాజశేఖర్ గారు,రమేష్ , ఏ.ఇ.వో తదితరులు ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తాం : సదానంద రెడ్డి.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

ఉచిత విద్య వైద్యం లక్ష్యంగా ఏర్పాటు చేసిన పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ రాబోయే సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుండి పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వి సదానంద రెడ్డి తెలిపారు గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నుండి పోటీ చేసేందుకు నిస్వార్థంగా పనిచేసే యువత ముందుకు రావాలని కోరారు.మహిళల రక్షణ కోసం అనేక విధివిధానాలతో చట్టాలను రూపొందించి వారికి భరోసా కల్పిస్తామన్నారు. ప్రజలందరికీ స్వేచ్ఛ స్వాతంత్రాలు హక్కుల పరిరక్షణ ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు.

18,19 తేదీలలో రైతు సంఘం ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతులు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉమ్మడి మహబూర్ జిల్లా రైతు సంఘం శిక్షణ తరగతులు నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో ఆగస్టు 18 ,19 తేదీలలో నిర్వహించనున్నట్టు ఉప్పునుంతల మండల రైతు సంఘం నాయకులు చింతల నాగరాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మీ మండలాల నుంచి రైతు సంఘం నాయకులు 18వ తేదీ ఉదయం 10:30 గంటలకు తెలకపల్లి కి చేరుకొని విజయవంతం చేయాలని కొరారు.

రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్ కర్నూల్ జిల్లా శ్రీపురం లోని శ్రీ గోధా దేవీ సమేత రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా. బండా ప్రకాష్ ముదిరాజు .గురువారం నాగర్ కర్నూల్లోని శ్రీపురం గ్రామంలోని అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామి ఆలయ చరిత్ర తెలుసుకొని దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ట్రాక్టర్ షోరూమ్ ను ప్రారంభించారు.కార్యక్రమంలో జయప్రకాష్ కుటుంబ సభ్యులు, యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి అల్లుడు జగన్, కోశాధికారి బొక్క శ్రీనివాస్, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, వనపర్తి జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజు ,మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్ తదితరులు ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

ముదిరాజుల సంక్షేమానికి కృషి చేస్తా : బండ ప్రకాష్

బిజినేపల్లి : ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి బీసీ ఏ కు మార్చేలా కృషి చేయాలని బండ ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఓ ట్రాక్టర్ షోరూం ప్రారంభించారు. నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కుర్మయ్య నివాసంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులతో,మత్స్య సహకార సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. బండ ప్రకాష్‌కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి , మత్స్య సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు వాకిటి అంజనేయులు ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు.అనంతరం వినతిపత్రాన్ని బండ ప్రకాష్‌కు అందజేశారు. ప్రతి గ్రామం లోని సొసైటీలకు శాశ్వత సొంత భవనాలు మంజూరు చేయాలని అన్నారు. వీటన్నింటికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో తెనుగోళ్ళ జిల్లా భవన సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ మల్లికార్జున్, సభ్యులు శివయ్య,చెన్నకేశవులు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, వనపర్తి బస్సు సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజు,నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ లింగుస్వామి,వెంకటయ్య, ర్యాలంపాడు మత్స్య సహకార సంఘం సెక్రటరీ నరసింహ, కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు లక్ష్మణ్, బిజినపల్లి మండలం మత్స్య సహకార సంఘాల నాయకులు సొప్పరి బాలస్వామి,బోల కృష్ణయ్య పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తాం..

- కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

నవ తెలంగాణ- వెల్దండ

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర , బండోనిపల్లి గ్రామంలోలలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం , పోచమ్మ , ఇద్దమ్మ ఆలయాలను సందర్శించిన రాఘవేందర్ రెడ్డి గత పర్యటన లో ఇచ్చిన హామీ మేరకు చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి రూ.1 2 లక్షల చెక్కును ,



బండోని పల్లి పోచమ్మ , ఇదమ్మ ఆలయాల నిర్మాణం కోసం రూ 1 లక్ష చెక్కు ను ఆలయల కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే కొట్ర గ్రామంలో ని పోచమ్మ గుడిని సందర్శించి గుడి అభివృద్ధి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇల్లు కులిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉడుతల అల్లాజీ ఇంటిని సందర్శించి కుటుంబానికి అండగా ఉండి ఇంటి నిర్మాణానికి సహరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే బండోని గ్రామానికి చెందిన మందగళ్ల మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మహేష్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొట్ర ఎంపిటిసి రాములు , మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య ,ఆలయ కమిటీ సభ్యులు అల్లాజీ , వెంకటయ్య , ఉస్సేన్ , శ్రీను, సత్యం , ఖలీల్ , రుక్కయ్య , దస్తగిరి, కృష్ణయ్య, గణేష్ లతో పాటు గౌడ సఘం అధ్యక్షులు అల్లాజీ గౌడ్ ,యాదవ సంఘం నాయకులు వెంకటేష్ యాదవ్ , మాజీ ఎంపిటిసి శంకరయ్య ,వార్డు మెంబర్లు గోవర్ధన్ రెడ్డి ,నాగమ్మ ,కుమార్ ,జైపాల్ రెడ్డి , గ్రామ పెద్దలు జనార్ధన్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,వెంకటరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,సాయి రెడ్డి ,నిరంజన్ ,ఉపేందర్ ,రవి ,పర్వతాలు యాదవ్ ,అంజయ్య ,రామచంద్రయ్య ,రుద్ర గౌడ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు ఖాళీ పోస్టుల ను భర్తీ చేసేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత గురువారం తెలిపారు.పిజిటి కామర్స్, పిజీటి తెలుగు, పిజిటి హింది సబ్జెక్టులలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు బీఈడి తోపాటు పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల 18 , 19 తేదీల్లో కళాశాలలో సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 21న కళాశాలలో ఉదయం 11 గంటలకు డెమో నిర్వహించి ఉపాధ్యాయులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

20న గెల్వ లాంబ మాత దేవాలయం హుండీ లెక్కింపు

నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ గెల్వలాంబ మాత దేవాలయం హుండీ లెక్కింపు ఈనెల 20 తారీకు ఉంటుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తారీకు హుండీ లెక్కింపు తోపాటు కొబ్బరికాయల టెండర్ వేలం టికెట్లు ,లడ్డు వేలం వేశామని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం..

నవతెలంగాణ- వెల్దండ

గ్రామాలలో ఇళ్లు లేని అర్హులను గుర్తించి వారికి గృహ లక్ష్మీ పథకం అందజేస్తామని వెల్దండ ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు గృహలక్ష్మి దరఖాస్తుదారుల ఇండ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్దండలో పంచాయతీ కార్యదర్శి చేస్తున్న గృహ లక్ష్మి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసులు తనిఖీ చేశారు. అలాగే బండోనీ పల్లి గ్రామంలో మండల అభివృద్ధి అధికారి సునీత పాల్గొని తనిఖీ నిర్వహించారు. అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలవారీగా గృహలక్ష్మి రుణ సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

19న 67వ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

నవ తెలంగాణ- పదర

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19న 67వ ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని పదర ఎంఈఓ బాలకిషన్, పి ఈ టి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 19న నిర్వహించే కబ్బడి, వాలీబాల్, కోకో, అండర్ 14 బాల బాలికలకు, అండర్ 17 బాలబాలికలకు అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా అధికారులు ఎంపిక చేస్తారని వారు తెలిపారు, పదర మండల కేంద్రంలోని పరిధిలోని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ తమ ప్రతిభను కనబరిచి పదర మండలానికి పేరు తీసుకు రావాలని ఎంఈఓ బాలకిషన్ , పిఈటి అంజనేయులు కోరారు.

నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

కోడేరు : మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సభను విజయవంతం చేయాలని బీఎస్పీ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లో తొలి బహుజన స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా బహుజన రాజ్యాధికార సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి సాంబశివ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

19న చలో హైదరాబాద్

నవతెలంగాణ -తెలకపల్లి

ఈ నెల 19న నిర్వహించే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఈ హైదరాబాద్ లో ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహా ధర్నా గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని పిఆర్సీ కమిటీని వేసి ఐఆర్ ప్రకటించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. మహా ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, జిల్లా అకాడమిక్ కన్వీనర్ విజయ భాస్కర్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ: జూపల్లి



నవతెలంగాణ- కొల్లాపూర్

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోనీ 4వవార్డు లో "గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరవీరుల ఆశయాలను సాధించు కుందా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్, 500 రూపాయలకే ఆడబిడ్డలకు గ్యాస్ సిలిండర్, అర్హులైన వారికి 4వేల రూపాయల పెన్షన్, పేద వారి ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు రావాల్సి వచ్చిందో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్‌లు,కొల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు,ఇతర ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు,మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'పార్టీ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలి '

తెలకపల్లి : పార్టీ గెలుపునకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని భాజపా నాగర్ కర్నూల్ ఇంచార్జి దిలీప్ ఆచారి అన్నారు. గురువారం భాజపా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి దిలీప్ అన్న కార్యక్రమాన్ని తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ,పర్వతాపూర్, గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నిధులు పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దేశం మొత్తంలో మూడున్నర కోట్లకు పైగా ఇళ్లను నిర్మిస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఇల్లను నిర్మించపోగా కేంద్ర ప్రభుత్వం ఇళ్ల కోసం కేటాయించిన నిధులను తీసుకొని వారి సొంత పనులకు వాడుకుంటూ పేదవారిని మరింత పేదవారిగా చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగర్ కర్నూల్ ఇంచార్జి దిలీప్ ఆచారి, మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్ర చారి, ప్రధాన కార్యదర్శి బాబు సాగర్, అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కృష్ణ ,ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు భూషయ్య బీజేవైఎం మండల అధ్యక్షులు అత్తినారపు వెంకటేష్ రాజు శివ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
శుక్రవారం 18 ఆగస్టు 2023

వరిధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : వరి ధాన్యం కొనుగోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్యాడీ క్లీనర్‌ల ధాన్యం తూర్పారబట్టి తాళ్లు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లను, వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉంచాలనినిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వరి కొనుగోలు జరగాలని, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగి ంగ్ చేసిన రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ మిల్లర్లు కూడా 24 గంటలలోగా ధాన్యం దించుకునేలా పర్యవేక్షించాలని, ట్యాబ్ ఎంట్రీ త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఐకేపీ కేంద్రాలు 47 , మెప్మా 2 , పీఏసీహెచ్ 25 మొత్తం 74 కొనుగోలు కేంద్రాలకు 1,90,000 (ఒక లక్ష తొంభై వేలు) మెట్రిక్ టన్నుల వరి వస్తుం దని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫ రాల అధికారి రేవతి, జిల్లా మేనేజర్ ప్రసాద్ రావు , మార్కెటింగ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ , మార్కెటింగ్ అధికారి పుష్ప, కార్మికశాఖ అధికారి మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి



గట్టు : మండలంలో ఉన్నత విద్య, వైద్య, పారిశుద్ధ్య సమస్యలు, మండలంలో జరుగుతున్నటువంటి మన ఊరు – మనబడి పనుల పురోగభివృద్ధిపై పూర్తిస్థాయిలో సమీక్షించాలని.. ఎంపీపీ విజయకుమార్ గురువారం అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. టీచర్ల కొరతను అధిగమించే దిశగా ప్రత్యేక శ్రద్ధతో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు పాఠశాలలకు చేరుకునేందుకు సమయానికి బస్సులు నడుపాలని, వైద్యరంగంలో గట్టులో మూడు ప్రాథమిక వైద్య సబ్ సెంటర్‌ల నిర్మాణంను పూర్తి చేసుకున్నందున వెంటనే వాటిని ప్రారంభించి వాటిలో పల్లె దవాఖాన స్థాయిలో డాక్టర్లను నియమించాలని పేర్కొన్నారు. గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత తీర్చాలని అన్నారు. గ్రామాల్లో హరితహారంను వేగవంతం చేసేందుకు నిత్యం గట్టు మండలంలో పర్యటిస్తూ సమీక్ష నిర్వహిస్తూ మండలాభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

కాంగ్రెస్ వార్డు కమిటీల నియామకం

• మాజీమంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలో 10, 11వ వార్డుల్లో వార్డు కమిటీలను గురువారం సాయంత్రం నియమించారు. ఈ కమిటీల నియామకానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. కౌన్సిలర్ జయసుధ మధు, వార్డు కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ఆధ్వర్యంలో కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఇండ్లు లేని వారికి ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.500 కి అందజేస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని రేపు రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిన్నారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చందర్, మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు డీ. కిరణ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డీ వెంకటేష్, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు జానకి రాముడు , గంధం చిట్టెమ్మ , లీలావతి , వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్ , వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య , మెంటేపల్లి రాములు , వెంకటేశ్వర్ రెడ్డి, రేవెల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, గోపాల్పేట్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి , అబ్దుల్లా ద్వార పోగు విజయ్, దిలీప్ , వెంకటేష్ ఆసిఫ్ , సేవాదళ్ వెంకటేష్ , ద్యారపోగు శివ , ద్యారపోగు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి : 2023 జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక కోసం జిల్లాలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి ఆ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కోసం ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తులు దరఖాస్తులు అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ప్రధానోపాధ్యాయులకు 15సంవత్సరాలు ఉపాధ్యాయులకు 10 సంవత్సరాలు సీనియార్టీ ఉండాలని పేర్కొన్నారు. ఈ అవార్డులకు ప్రతి మండలం నుంచి ముగ్గురు చెప్పిన ఎంపిక

భర్తను చంపిన భార్య



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామంలో భర్తను చంపిన భార్య కేసు నమోదైన ఘటన చోటు చేసుకున్నది. ఈ కేసుకు సంబంధించి స్థానిక ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం .. రేచింతల గ్రామానికి చెందిన మృతుడి తల్లి బోరెల్లి కురుమక్క ఇచ్చిన ఫిర్యాదులో తన కుమారుడగు బోరెల్లి చిన్న రాముడు వయసు(40)గత కొన్ని రోజుల నుంచి ఎలాంటి పనులు చేయకుండా ఖాళీగా తిరుగుతూ మద్యం తాగుతూ గ్రామంలో అప్పులు చేసినట్లు ఇట్టి విషయంపై నా కోడలు మనేమ్మ భార్యాభర్తలు గొడవ పడుతుండే వారిని తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే ఆగస్టు 12 రోజు మధ్య రాత్రి చిన్న రాయుడుని భార్య మణెమ్మా గడ్డపారతో పొడిచి చంపినట్లు గ్రామానికి చెందిన మొగిలన్న తెలుపగా నేను ఇద్దరం పోయి చూడగా నా కుమారుడు రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం గ్రామానికి చెందిన హరిజన సామేలు సొంత కారులో పెబ్బేర్, కర్నూలు, అంబులెన్స్ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ చేర్పించామని, అయితే ఆగస్టు 16 తేదీ ఉదయం చనిపోయినట్లు అయితే నా కొడుకు మరణానికి నా కోడలు మణెమ్మ ఉద్దేశపూర్వకంగా ఇంటిలో ఉన్న గడపతో పొడిచి చంపినట్లు, తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే అంశంపై అవగాహన కల్పించేందుకు 5 కే రన్ చేపట్టనున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 19న జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఉదయం ఓటర్ ప్రాముఖ్యతను వివరిస్తూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదానికి ప్రచారం కల్పిస్తూ 5కే రన్ నిర్వహించాలని, 5కే రన్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో పాల్గొనేందుకు సమీప గ్రామాల నుంచి యువత వచ్చే విధంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. 19 న ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌక్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆధ్వర్యంలో.. అలాగే అలంపూర్ గాంధీ చౌక్ నుంచి మాంటిస్సోరీ స్కూల్ వరకు నిర్వహించే 5కే రన్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రన్ లో జిల్లాలోని యువతీ, యువకులు, మహిళలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం గద్వాల నియోజకవర్గం లోని గద్వాల టౌన్ కి సంబంధించిన బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మొదటి విడతలో గద్వాల టౌన్ లోని బీసీ కుల వృత్తుల వారికి 76 మందికి లక్ష రూపాయల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ గర్వంగా చెప్పారు. గత ప్రభుత్వాలు బీసీలను ఓట్ల కోసం ఉపయోగించుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్నీ వర్గాల కులవృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేవిధంగా కృషి చేశారన్నారు. సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. త్వరలోనేతంతంతంతంతంతఇళ్ల పట్టాలు, దళిత బంధు, గృహ లక్ష్మి, మైనార్టీ బంధు, పథకాలు అమలు కావడం జరుగు తుందని, ప్రతి ఒక్కరికీ విడతల వారీగా అందించనున్నట్లు తెలిపారు.మరొసారి సీఎం కేసీఆర్‌ని నన్ను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గతంలో ఏ





ప్రభుత్వంలో కూడా అమలు కాలేద న్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సహ కారంతో గద్వాల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాలు, మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం ఇంటిగ్రేడ్ మార్కెట్, ఫ్లైఓవర్, నూతన బస్టాండ్, ఆడిటో రియం ,కమ్యూనిటీ హాల్స్, సెంట్రల్ లైటింగ్, సంగాల పార్క్, సీసీరోడ్డు , బీటీ రోడ్డుతో గద్వాల పట్టణం సుంద రంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్య త్‌లో మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో గద్వాల పట్టణాన్ని ఎమ్మెల్యే సహకారంతో తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక ..

గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం గట్టు మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బైని సంజీవులు, దాసరి రామలింగయ్య, భీమ్ దాస్, గిడ్డయ్య, రంగస్వామి, వెంకటేష్, ఆర్ రంగస్వామి, బైని సురేష్, నర్సింహులు, బైని నర్సింహులులతో పాటు దాదాపుగా 30 మందికి పైగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ , నాయకులు, కార్యకర్తలు

ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోండి

• టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి రెస్క్యూ చేయాలి • కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : మున్సిపాలిటీలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బలోపేతం దిశగా కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అందరూ మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి మున్సిపాలిటీ వారీగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు, హరితహారం, ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు, రోడ్డు విస్తరణ పనులు, పారిశుధ్యం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ లో ఎంత మంది అనాథ పిల్లలు ఉన్నారో వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. షాపింగ్ కాంప్లెక్స్ కిరాయిలు, పెండింగ్ బకాయిలు వసూలు ఎంతవరకు చేశారని ప్రశ్నించారు. ప్రాపర్టీ ట్యాక్స్, ఫ్లెక్సీ లు కట్టిన వాటికి ట్యాక్స్ వసూలు చేయాల్సిందిగా ఆదేశించారు. 30 శాతం నిధులు, స్లమ్ ఏరియా, మున్సిపాలిటీలో కొత్తగా చేరిన గ్రామ పంచాయతీలకు కేటాయించి ఖర్చు చేయాలని సూచించారు. 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ గా హరిత హారం కార్యక్రమానికి ఖర్చు చేయాలన్నారు. బృహత్ పట్టణ ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. సేకరించిన చెత్త నుండి తడి పొడి చెత్త వేరు చేసి సేంద్రీయ ఎరువు తయారు చేసి



అమ్మల్సిందిగా సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ లలో తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ లకు అనుమతులు మంజూరు అయినందున నెల రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. దోబీ ఘాట్ ల నిర్మాణం, వైకుంఠ ధామం లో కనీస సౌకర్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారం లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ రాష్ట్ర హాకీ అకాడమీకి ఎంపికలు



వనపర్తి : వనపర్తి లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హాకీ ఆకాడమీకి డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో జిల్లా యువజన క్రీడా విభాగం ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపికలు ప్రారంభమయ్యాయని జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నిర్వహించిన క్రీడాకారుల ఎంపికలో వివిధ జిల్లాల నుంచి దాదాపు 72 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ షార్ట్స్ స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ నల్గొండ డిప్యూటీఎస్ఓ మరియు హాకీ కోచ్ ఎం డీ మార్బుల్ అహ్మద్‌ను ఎంపికల అబ్జర్వర్ గా నియమిం చామని పేర్కొన్నారు. తెలంగాణ హాకీ అసోసియేషన్ నామినీగా బలే మణికుమార్ను ఎంపికల కమిటీ సభ్యునిగా నియమించామన్నారు. ఈ క్రీడాకారుల ఎంపికలు రెండు రోజులపాటు కొనసాగుతాయని తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ మంచి భవిష్యత్‌ను అందుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోట్లు పాల్గొన్నారు.



తపస్ మహాధర్నాను జయప్రదం చేయండి

• తపస్ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్

కోస్గి : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు21 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేపడుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని గుండుమాల్ తపస్ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్ అన్నారు. గురువారం మండల విద్యవనరుల కార్యాలయం, ఉన్నత పాఠశాల ఆవరణలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అనుకుంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందాన సమస్యలు ఇంకా పేరుకుపోయాయని వాపోయారు. సమస్యల పట్ల మనం స్పందించకపోతే పరిష్కారం జరిగే అవకాశం లేదని, ఉద్యమాలలో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. పీఆర్సి వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు పరచాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, మండల గౌరవ అధ్యక్షులు శ్రీమతి గిరిజ, ప్రధాన కార్యదర్శి అనంతయ్య , జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, భీమ్లా నాయక్, నరేష్, నారియా నాయక్, నరేందర్, ఆంజనేయులు, రవితేజ, తుల్జారాం, పరంధాములు పారిజాత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేత..



వనపర్తి :వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన చిన్నరాములు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్ఓసీని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు గురువారం అందజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మరికల్ : మండలంలోని రాకొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల గదులలో పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులు లైట్స్, టాయిలెట్స్, వసతులు గదులను తహసీల్దార్ సునీత గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ వెంబడి ఆర్ఐ శ్రీశైలం, సర్పంచ్ రాజు, బీఎల్ఓలో తదితరులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఎస్సై



మల్దకల్ : మండలకేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఎస్సై కళ్యాణ్ కుమార్ దంపతులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో పట్వారి అరవిందరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవి చంద్రశేఖరరావు తదితరులు ఉన్నారు.

ప్రతిరోజు పిల్లల బరువును పరీక్షించాలి



గట్టు : మండలంలోని మాచర్ల, ఇందువాసి సెక్టార్ల లోని అంగన్వాడీ టీచర్లు అందరికీ పోషణ్ అభియన్ జిల్లా కోఆర్డినేటర్ కళ్యాణ్ , ఐసీడీఎస సీడీపీఓ కమల, సూపర్‌వైజర్ వాసంతిలు గురువారం సమావేశం నిర్వహించారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను తీసుకొని వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని , అట్టి పిల్లలకు ఆకలి పరీక్ష చేసి పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని అన్నారు. గవర్నమెంట్ ఇచ్చే బాలమృతం వయసుని బట్టి పరిమాణాన్ని అందించాలని సూచించారు.

విద్యార్థులకు మండలస్థాయి పోటీలు

గట్టు : మండలంలోని మాచర్ల జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఎస్‌జీఎఫ్‌లో బాగంగా విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కొండా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని మొత్తం ఉన్నత పాఠశాలలోని 8, 9, 10 వ తరగతి విద్యార్థులు అండర్ –14 , అండర్ 17 వయసుగల బాల బాలికలు అందరికీ, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ ఆటలు ఆడించి మండల టీంలను ఎంపిక చేసి జిల్లాకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండర్ –14 , అండర్ 17 వయసుగల విద్యార్థులను బోనఫైడ్ సర్టిఫికెట్‌తో మండల్ లెవెల్ టోర్నమెంట్‌కు పంపాలని కోరారు.

చేయనున్నట్లు డీఈ ఓ పేర్కొన్నారు.